ఈనాడు
తూర్పుగోదావరి
గురువారం 28 జూన్ 2018 16 పేజీలు

# విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

భానుగుడి సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: జేఎన్టీయూకే పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ పురస్కారాలను ఇంఛార్జి ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు బుధవారం యూనివర్సిటీ సెనెట్ హాలులో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. 2016-17 విద్యాసంవత్సరంలో యూజీ కోర్సులు 114, పీజీ కోర్సు విద్యార్థులు 76 మొత్తం కలిపి 190 మంది విద్యార్థులకు ఈ పురస్కారాలను ఆయన అందించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి వీసీ మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలపై దృష్టి సారించామని, నాణ్యమైన ఉన్నత విద్యనందించి విద్యార్థులను వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దేందుకు పాఠ్య ప్రణాళికలో మార్పులు తీసుకువచ్చామని చెప్పారు. ప్రభుత్వం అందించిన ప్రశంసాపత్రంతోపాటు రూ.20వేలు డీడీను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో వీవీ సుబ్బారావు, ఓఎస్‌డీ కేవీరమణ, డీఏపీ సీహెచ్.సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థినికి పురస్కారం అందజేస్తున్న ఇంఛార్జి వీసీ రామకృష్ణారావు

సాక్షి 24/7
తూర్పుగోదావరి
గురువారం 28-6-2018
EAST GODAVARI
గరిష్టం 31.0° / కనిష్టం 26.0°

# జేఎన్‌టీయూకే విద్యార్థులకు ప్రశంసాపత్రాలు

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఎన్‌టీయూకేలో 2016–17లో ప్రతిభ చూపించిన విద్యార్థులకు బుధవారం ప్రశంసా పత్రాలు ఇన్‌చార్జ్ వీసీ రామకృష్ణారావుఅందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా అవార్డులు యూజీలో 114, పీజీలో 76 మందికి కలిపి 170 మంది విద్యార్థులకు బంగారు పతకం, రూ.20 వేలు డీడీను అందజేసి అభినందించారు. ఉన్నత విద్యను అభ్యసించి వ్యవస్థాపకులుగా ఎదగాలని ఇన్‌చార్జ్ వీసీ రామకృష్ణారావు కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు, ఓఎస్‌డీ రమణ, డీఏపీ సత్యనారాయణ పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఇన్‌చార్జ్ వీసీ రామకృష్ణారావు